**SL. No. : J**

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 47 ]
Total No. of Questions : 47 ]

**CCE RF**
**CCE RR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L** **Code No. : 85-L**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ
# Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh & Regular Repeater)**

ದಿನಾಂಕ : 06. 04. 2018 ] [ Date : 06. 04. 2018

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-30 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-30 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 80 ] [ Max. Marks : 80

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 47 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**Tear here**

I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : $10 \times 1 = 10$

1. వ్యాపారస్థులకు అత్యంత సూక్తమైన ఖాతా

(A) పొదుపు ఖాతా (B) ప్రస్తుత (చాల్తి) ఖాతా

(C) ఆవర్తనా నిల్వ ఖాతా (D) నిశ్చిత నిల్వ ఖాతా

2. 'వరకట్నం నిషేధ చట్టం'ను అమలుపరిచిన సంవత్సరం

(A) 1961 (B) 1987

(C) 1988 (D) 1989

3. ఈ కింది వాటిలో ప్రత్యక్ష పన్ను

(A) కేంద్ర అబకారి పన్ను (B) వ్యక్తిగత సంపాదన పన్ను

(C) సేవాపన్ను (D) విదేశీ పర్యాటకుల పై పన్ను

4. **A** పట్టిలో పారిశ్రామిక వేత్తలు మరియు **B** పట్టిలో వారు స్థాపించిన వ్యాపార సంస్థలను ఇచ్చారు. వాటిని సరిగ్గా జతపరిచి సరియైన జవాబు గుంపును గుర్తించండి :

| ***A* పట్టి** | | ***B* పట్టి** | |
|---|---|---|---|
| (a) | అజీమ్ ప్రేమ్‌జి | (i) | బయోకాన్ సంస్థ |
| (b) | డా. ప్రతాప్ రెడ్డి | (ii) | జెట్ వాయు మార్గం |
| (c) | కిరణ్ మజుమ్‌దార్ షా | (iii) | విప్రో సాంకేతిక జ్ఞానం |
| (d) | నరేష్ గోయల్ | (iv) | అపోలో వైద్యశాలలు |

| | ***a*** | ***b*** | ***c*** | ***d*** |
|---|---|---|---|---|
| (A) | iv | i | ii | iii |
| (B) | i | ii | iii | iv |
| (C) | iii | iv | i | ii |
| (D) | ii | iii | iv | i |

5. రాజస్థాన్‌లో అతి ఎక్కువగా కనబడు మట్టి రకం

(A) ఒండ్రు మట్టి (B) ఎడారి మట్టి

(C) ఎర్ర మట్టి (D) ల్యాటరెట్ మట్టి

6. 1909 వ మింటో-మార్లె సంస్కరణలు భారతదేశ విభజనకు నాంది అయింది. ఎందుకంటే అది

(A) ద్విముఖ ప్రభుత్వంను రద్దుచేసింది

(B) నియంత్రణ మండలిని స్థాపించింది

(C) కార్య నిర్వహణ సమితిలో భారతీయులను చేర్చుకొనింది

(D) మతాల ఆధారంగా ప్రత్యేక ఎన్నికల క్షేత్రంను స్థాపించింది

7. ఈ భూపటములో గుర్తించిన స్థలలను సరిగ్గా జతపరిచినది :




(A) 1 — అమృతసర్, 2 — గౌహతి, 3 — హైదరాబాద్

(B) 1 — గౌహతి, 2 — హైదరాబాద్, 3 — అమృతసర్

(C) 1 — హైదరాబాద్, 2 — అమృతసర్, 3 — గౌహతి

(D) 1 — అలహాబాద్, 2 — హైదరాబాద్, 3 — అమృతసర్

8. భారతదేశం నెల్సన్ మండేలాకు మద్దతును నిచ్చారు ఎందుకంటే

(A) భారతదేశం నెల్సన్ మండేలాను 'ఆఫ్రికా గాంధి' అని పిలిచింది

(B) భారతదేశ విదేశాంగ నీతి వర్ణభేదనీతిని వ్యతిరేకిస్తుంది

(C) భారతదేశము విశ్వసంస్థలో ప్రముఖ సభ్యత్వ దేశమైంది

(D) భారత దేశము అలీన విధానంను అనుసరిస్తుంది

9. మనము డిశెంబర్ 10న 'మానవ హక్కుల దినం'గా ఆచరిస్తాం. ఎందుకంటే

(A) అబ్రహం లింకన్ 'గులామగిరి'ని రద్దుచేసింది 1865 డిశెంబర్ 10

(B) నెల్సన్ మండెలాను జెల్‌నుండి విడుదల చేసింది 1993 డిశెంబర్ 10

(C) విశ్వసంస్థ సార్వత్రిక మానవ హక్కులను ప్రతిపాదించింది 1948 డిశెంబర్ 10

(D) భారతదేశం తన పౌరులకు ప్రాథమిక హక్కులను ప్రతిపాదించింది

10. దయానంద సరస్వతిగారి ఆత్మాభిమానం మరియు స్వాలంబన బోధనల ద్వారా ప్రజలను ప్రేరేపించింది

(A) వర్ణరహిత సమాజంను స్థాపించుటకు

(B) సతి మరియు బాల్యవివాహం వ్యతిరేకంగా పోరాడుటకు

(C) స్వాతంత్ర్య పోరాటంలో పాల్గోనడానికి

(D) విద్యాసంస్కరణలను తెచ్చుటకు

II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : $14 \times 1 = 14$

11. సామాన్య ప్రజల చరిత్రను రాయడం చరిత్రకారులకు సవాలుగా మారింది. ఎందుకు ?

12. సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ముస్లిం సముదాయానికి ఎట్లు విద్యాను ఇచ్చారు ?

13. సమాజవాద వ్యవస్థ రష్యాలో ఎందుకు కుసించింది ?

14. భారత దేశంలో మతవాదం యొక్క విత్తనంను నాటిన ఆంగ్లేయులనీతి ఏది ?

15. 'వర్తక స్థావర అధికార' అనగానేమి ?

16. చిప్కో ఉద్యమం నాయకులెవరు ?

17. 'బాలకార్మికులను నిర్మూలించడానికి సర్వశిక్షణ అభియాన ప్రముఖ పాత్రవహిస్తుంది' ఎట్లు ?

18. ఏ మట్టిని 'రేగూర్ మట్టి' అనికూడా పిలుస్తారు ?

19. జాతీయ విద్యుత్ జాలం (వినియోగకేంద్రం) ను ఎందుకు నిర్మించారు ?

20. సముద్రం తీరం పొడువున మ్యాంగ్రూవ్ అడవులను ఎందుకు పెంచుతారు ?

21. తుఫానుల నుండి అత్యంత హానికి గూరియగు భారతదేశ రాష్ట్రాలేవి ?

22. కేంద్ర ప్రభుత్వ ఆదాయ-వ్యయాలను లోకసభలో ప్రవేశపెటువారు ఎవరు ?

23. 'గ్రామాల అభివృద్ధియే భారతదేశ నిజమెన అభివృద్ధి' అని చెప్పినవారు ఎవరు ?

24. భారతదేశ రిజర్వు బ్యాంకును 'బ్యాంకుల తల్లి' అని ఎందుకు పిలుస్తారు ?

III. **కింది ప్రశ్నలకు *రెండు* నుండి *నాలుగు* వాక్యాలలో జవాబు రాయండి :** 15 × 2 = 30

25. భారతదేశానికి క్రొత్త జలమార్గాన్ని కనుగొనుటకు యూరోపియన్లకు సహాయ పడ్డా అంశాలేవి ?

*లేదా*

బక్సార్ యుద్ధ ఫలితాలేవి ?

26. మనము మెసూరు ఒడెయార్‌లను ఎందుకు స్మరించుకొంటాము ?

27. 'భాష ఆధారంగా ఆంధ్రప్రదేశ్ నిర్మాణం భారత ప్రభుత్వంనకు అనివార్యమెంది' ఎందుకు ?

28. 'జోసెఫ్ స్టాలిన్ రష్యాను అమెరికాకు సవాల్‌గా నిర్మాణం చేశారు' ఎట్లు ?

29. నిరక్షరాస్యతను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

30. ప్రపంచ సమస్యలను పరిష్కారించుటకు ఆహారం మరియు వ్యవసాయ సంస్థ ఎట్లు కార్యని నిర్వహిస్తుంది.

31. 'భారత దేశంలో అస్పృశ్యత ఆచరణ ఇట్టివల రోజులలో తక్కువ అవుతున్నది.' కారణాలను ఇవ్వండి.

32. అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు మరియు లక్ష ద్వీపాలకు మధ్యగల వ్యత్యాసాలను తెల్పండి.

33. 'భారతదేశ శీతోష్ణస్థితి తన ఆర్థిక అభివృద్ధిపెన ప్రభావం చూపుతుంది.' సమర్థించండి.

34. కింద ఇచ్చిన వృక్షలను ఉష్ణవలయ వచ్చిన బయళ్ళ అరణ్యాలు మరియు హిమాలయ ఆల్పైన్ అరణ్యాలుగా విభజించి రాయండి :

సిల్వర్, బబూల్, శిషమ్, లారెల్

35. ఖరీఫ్ మరియు రబీ ఋతువుల మధ్యగల వ్యత్యాసాలను తెల్పండి.

36. ప్రకృతి విపత్తుల సమయంలో దూరసంవేది సాంకేతిక జ్ఞానం ఎట్లు ఉపయోగపడుతుంది ?

37. 'జనాభా పెరుగుదల ఎక్కువ సమస్యలకు కారణమెంది' సమర్థించండి.

38. ఒక దేశం నిజమైన అభివృద్ధిని ఎట్లు సాధించవచ్చును ?

39. 'ప్రపంచీకరణం పరిసరాల పతనానికి కారణమవుతుంది.' ఎట్లు ?

IV. **ఈ కింది ప్రశ్నలకు ఆరు లేదా ఎనిమిది వాక్యాలతో జవాబు రాయండి :** $6 \times 3 = 18$

40. భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంనకు ఆంగ్లేయుల పరిపాలన పద్దతి మరియు ఆర్థికనీతి ఎట్లు కారణమెనవి ? వివరించండి.

*లేదా*

ఆంగ్లేయుల భూశిస్తు వ్యవస్థ భారతీయ రెతుల పె ఎట్లు దుష్పరిణామాలు ఏర్పడినవి ? వివరించండి.

41. 'ఇటీవల రోజులలో భారతదేశము మరియు చెనా దేశాల మధ్య సంబంధాలు చెడిపోయావి' స్పష్టికరించండి.

*లేదా*

'మానవ హక్కుల ప్రతిపాదనలో భారతదేశం ప్రముఖ పాత్ర వహిస్తుంది.' స్పష్టికరించండి.

42. నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలను వివరించడి.

*లేదా*

మహిళా స్వయం-సహాయ సమూహాలు ప్రాముఖ్యతను వివరించండి.

43. శక్తి వనరులకొరతను నివారించు పరిష్కార చర్యాలేవి ?

*లేదా*

భారతదేశ రోడ్డు రవాణా సమస్య లేవి ?

44. స్వాతంత్ర్యానంతరం భారతదేశం ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు ఎట్లు శ్రమించింది ?

*లేదా*

గ్రామీణాభివృద్ధి దేశము యొక్క ఆర్థికాభివృద్ధిలో ఎట్లు సహాయపడుతుంది.

45. భీమా ప్రయోజనాలేవి ?

*లేదా*

పారిశ్రామిక రంగ గుణలక్షణాలేవి ?

V. ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో జవాబు రాయండి : 4

46. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో సుబాష్ చంద్ర బోస్ పాత్రను వివరించండి.

VI. 47. భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి : $1 + 3 = 4$

a) $23\frac{1}{2}^{o}$ ఉత్తర అక్షాంశం

b) నాగార్జున సాగర్ యోజన

c) భద్రావతి

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య **47** కు బదులుగా)*

భారతీయ జనజీవనమునకు హిమాలయాల వలన కలుగు ప్రయోజనాలేవి ? 4